క్లుప్తంగా

సన్మానం



దేవరుప్పుల: రాష్ట్ర స్థాయిలో పారిశుద్ధ్య పనుల్లో ఉత్తమ పురస్కారం పొందిన దేవరుప్పుల గ్రామ పంచాయతీ కార్మికుడు జోగు ఉప్పలయ్యలను గురువారం మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి కె.రాము మాట్లాడుతూ మూగవాడైన ఉప్పలయ్య తనదైన సైగలతో తెల్లవారుజామునే ఇంటింటా తలుపు తట్టి చెత్తసేకరణలో విస్తృత విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ పురస్కారం పొందడాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీఓ టి.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు..

స్టేషన్‌ఘన్‌పూర్: మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కొమురయ్యను మధ్యాహ్న భోజన వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు గురువారం సన్మానించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓను మర్యాదపూర్వకంగా కలిసిన వారు శాలువాతో సత్కరించారు. సంఘం అధ్యక్షురాలు ఖలీదాబేగం, నాగమ్మ, అబ్బాస్‌బీ, వీరమ్మ, భాగ్యలక్ష్మి, విజయ, లలిత, వెంకటమ్మ, రాజమ్మ, ఈరమ్మ, సుభద్ర, రేణుక పాల్గొన్నారు.

టెన్త్ టాపర్‌కు..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో గత వార్షిక పదో తరగతి పరీక్షల్లో టాపర్‌గా నిలిచిన పల్సాటి సుకన్యను సేవాలాల్ విద్యార్థి సేన ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో హాస్టల్ ప్రత్యేకాధికారి సుకన్య, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడియా అనిల్ చౌహాన్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి నాయక్, రాజు ,ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

జనగామ: కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు గుగ్గిళ్ల శ్రీధర్ జన్మదినం పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్ సభ్యుడు సల్ల మహేశ్ ఆధ్వర్యంలో జనగామ మండలం పసరమడ్ల అతిథి గురుకులంలో చిన్నారులకు గురువారం అన్నదానం నిర్వహించారు. చిన్నారుల సమక్షంలో కేక్‌కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అమ్మ ఫౌండేషమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమారు, ముఖ్య సలహా దారులు వంగ భీమ్‌రాజ్ గారు, సభ్యులు శాడ ఆశిష్ కరుణ్, మద్దెల కార్తీక్, యాకుబ్ శుభాకాంక్షలు తెలిపారు.

అభినందనీయం



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం సర్వత్రా అభినందనీయమని ఎంఈఓ కొమురయ్య అన్నారు. మండలంలోని ఛాగల్లు జెడ్పీఎస్ఎస్‌లో చదివే విద్యార్థులకు పాఠశాల సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు పిల్లలమర్రి రఘుపతి ఆర్థిక సహకారంతో రూ.80వేల విలువైన స్కూల్ యూనిఫారాలు అయిన టీషర్ట్స్, ట్రాక్ సూట్ గురువారం పంపిణీ చేశారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం అంజిరెడ్డి, ఘన్‌పూర్ జెడ్పీఎస్ఎస్ హెచ్ఎం సంపత్, ఇప్పగూడెం హెచ్ఎం రఘుజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

కొడకండ్ల: మండలంలోని పాకాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం కొడకండ్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ జోన్ చైర్‌పర్సన్ రేవూరి శ్రీదేవి పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థులకు పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దామెర రవీందర్, గాజుల రాములులు తెలిపారు. క్లబ్ ప్రతినిధులు పేరం రాము, ఉపేందర్, సుదర్శన్, రాజు, జ్ఞానేశ్వరచారి, సుధాకర్, సుధీర్‌రెడ్డి, సోమన్న, కోటేశ్వర్ పాల్గొన్నారు.

టై, బెల్ట్‌ల..

రఘునాథపల్లి: మండలంలోని జాఫర్‌గూడెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శాగ కైలాసం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం పాఠశాలలోని విద్యార్థులకు టై, బెల్ట్‌లు బహూకరించి ఔదార్యం చాటారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కైలాసం, ఉపాధ్యాయులు సునీలా, అనురాధ పాల్గొన్నారు.

అనవసరంగా డయల్ 100కు కాల్ చేస్తే చర్యలు

లింగాలఘణపురం: డయల్ 100కు అనవసరంగా కాల్ చేస్తే చర్యలు తప్పవని ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపారు. బుధవారం రాత్రి మండల కేంద్రానికి చెందిన లక్ష్మణ్ 13సార్లు డయల్ 100కు కాల్ చేసి ఆపదఉందని చెప్పడంతో బ్లూకోర్ట్ సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం, మళ్లీ పోలీసులు అక్కడి నుంచి వేరే చోటకు వెళ్లగానే మరోసారి ఫోన్ చేయడం, తాగిన మైకంలో పోలీసుల సమయాన్ని వృథా చేసినందుకు గాను తహసీల్దార్ వినయలత ముందు బైండోవర్ చేసినట్లు చెప్పారు. ఎవరైనా తప్పుడు పనుల కోసం పోలీసుల సమయాన్ని వృథా చేసేందుకు 100కు కాల్ చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



జనగామ: బీఆర్ఎస్ కార్యాలయంలో నివాళులరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తదితరులు

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

సాక్షి నెట్‌వర్క్: చాకలి ఐలమ్మ జయంతిని జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన నిప్పుకణిక, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. కోటి మహిళా యూనివర్సిటీకి ప్రభుత్వం ఐలమ్మ పేరు పెట్టడంపై హర్షం వెలిబుచ్చారు. కాగా, పాలకుర్తిలో ఐలమ్మ జయంతి సందర్భంగా సాయుధ పోరాటంలో అమరులైన వారి కుటుంబ సభ్యులను ఐలమ్మ ఫౌండేషన్ సభ్యులు సన్మానించారు.



పాలకుర్తి టౌన్: అమరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఐలమ్మ ఫౌండేషన్ సభ్యులు



దేవరుప్పల: కడవెండిలో..



లింగాలఘణపురంలో..



జనగామ రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



నర్మెటలో..



కొడకండ్లలో..

‘పేదల సంక్షేమం పట్టని బీజేపీ సర్కారు’



దేవరుప్పల: మాట్లాడుతున్న కనకారెడ్డి

దేవరుప్పుల: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తూ కార్పొరేటీకరణ వ్యవస్థకు పెద్దపీట వేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. తొలుత మండలంలోని నీర్మాలలో తొలుత కాసం కృష్ణమూర్తి స్తూపం వద్ద వీర తెలంగాణ యోధురాలు చాకలి ఐలమ్మకు ఘననివాళులర్పించారు. అనంతరం జరిగిన పార్టీ గ్రామ మహాసభకు ఇంటి వెంకట్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, కాసర్ల యాదవ రెడ్డి, పయ్యావుల భిక్షపతి, మాధవరెడ్డి, సింగారపు అయోధ్య, స్వరూప, ఎండి మైబెల్లి పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేది సీపీఎం

జఫర్‌గఢ్: పేదల పక్షాన సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సీపీఎం ఒక్కటేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలో నల్లతీగల శ్రీను అధ్యక్షతన నిర్వహించిన పార్టీ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. నాయకులు చందు నాయక్, రాపర్తి సోమయ్య, కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పార్టీ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పంచాయతీ కార్యదర్శుల నిరసన

రఘునాథపల్లి/బచ్చన్నపేట/తరిగొప్పుల/స్టేషన్ ఘన్‌పూర్/నర్మెట/చిల్పూరు/లింగాలఘణపురం/దేవరుప్పుల: నల్లగొండ జిల్లాలో ఎంపీడీఓ గ్రాస్ కట్టర్ కొనుగోలు చేయలేదని, కార్యదర్శులకు మెమోలు, ఓ పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించిన ఆ జిల్లా కలెక్టర్ వైఖరిపై జీపీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయాల వద్ద గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ విధుల నుంచి తొలగించడం సరికాదని, వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీపీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అమనగంటి మహేందర్, జీపీ కార్యదర్శుల సంఘం గౌరవ అధ్యక్షుడు రంగారెడ్డి, గుజ్జుల మహేష్, భూక్య రాజేందర్, నర్సింహాచారి, సత్యనారాయణ, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

సంక్షిప్తంగా

గ్రంథాలయం సందర్శన

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం సందర్శించారు. గ్రంథాలయంలో సమస్యలను, భవన మర్మమత్తులు, ఇతర సమస్యలను పాఠకులను అడిగి తెలుసుకున్నారు.

పరామర్శ

జనగామ: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. సీపీఎం సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ బొట్ల చిన్న శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, కొమ్మూరి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, పోపా రాష్ట్ర కార్యదర్శి మచ్చ బాల నర్సయ్య తల్లి లచ్చమ్మ, రిజ్వాన్ తల్లి మృతి చెందగా మృతదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు.

క్రీడలతో మానసిక దృఢత్వం

చిల్పూరు: క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని, అప్పుడే విద్యార్థి తన లక్ష్యం చేరుకోగలడని మండల విద్యాశాఖ అధికారి దాసరి గోవర్ధన్ అన్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో చిన్నపెండ్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పీడీలు తదితరులు పాల్గొన్నారు.

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన అంగడి ఉప్పలయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజనారాయణ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.

కమిటీ ఎన్నిక

జఫర్‌గఢ్: దుర్గామాత నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలో ఆలయాల కమిటీ చైర్మన్ మంచాల ఎల్లయ్య సమక్షంలో ఉత్సవాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా జ్యోతి యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా సింగారపు రమేష్, ప్రధాన కార్యదర్శిగా బజ్జూరి మణికాంత్, కార్యదర్శులుగా మంచాల అనిల్, మామిడాల మధుతోపాటు సహాయ కార్యదర్శులు, సలహాదారులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్, సభ్యులను ఎన్నుకున్నారు.

సామూహిక సీమంతాలు

దేవరుప్పుల: పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని మారుమూల గిరిజన ఆవాసప్రాంతమైన సీత్యతండాలో అంగన్‌వాడీ టీచర్లు గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు అతిథి భోజనం

చిల్పూరు: పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర ఉపాధ్యాయులు కోమళి గురువారం విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. హెచ్ఎంనరసింహారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పందుల బెడద నివారణకు చర్యలు

తరిగొప్పుల: మండల కేంద్రంలో పందుల బెడద ఎక్కువగా ఉండడంతో వాటి నివారణకు ప్రత్యేక చర్యలను చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆమె మాట్లాడారు. పందులు వీధుల్లో తిరగకుండా యజమానులతో వాటిని వేరే ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

‘ఆరోపణలు సరికాదు’

బచ్చన్నపేట: డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై కొందరు పనిగట్టుకుని ఆరోపణలు చేయడం సరికాదని కొడవటూర్ దేవస్థాన మాజీ చైర్మన్ గాలి కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు. కొమ్మూరి ప్రతిష్టను దెబ్బతీసేందుకు సీనియర్ నాయకులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ప్రతాప్‌రెడ్డి సొంత డబ్బులతో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు.

బురదమయంగా శ్మశాన వాటిక

జనగామ రూరల్: వడ్లకొండలోని ఏనే చెరువు కట్టకు బీసీ శ్మశాన వాటికను నిర్మించారు. అయితే చెరువు నిండి కాల్వ ద్వారా వచ్చే నీరు సమాధుల్లో చేరి దెబ్బదింటున్నాయి. అలాగే శ్మశాన వాటికకు వెళ్లే దారి బురదమయంగా ఉండడతంలో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, సమస్యను పరిష్కరించాలని గురువారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

అంబులెన్స్‌కు జ్వరం!



తుప్పపడుతున్న అంబులెన్స్ వాహనాలు

పేద ప్రజలకు వైద్య సేవలను ఇంటి ముందుకే తీసుకు వెళ్లేందుకు మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ రాజశేఖర్‌రెడ్డి అందుబాటులోకి తీసుకొచ్చిన 104 అంబులెన్స్, వైద్యారోగ్య శాఖ టాటా సుమోను పిచ్చి మొక్కల పాలు చేశారు. జనగామ జిల్లా కేంద్రం వడ్లకొండ క్వార్టర్‌లో వైద్యారోగ్య శాఖకు కేటాయించిన గదుల పక్కన పెరిగిన పిచ్చి మొక్కల్లో అంబులెన్స్‌లను పడేసి చేతులు దులుపుకున్నారు. దీంతో లక్షల రూపాయలు ఖర్చు చేసి, నిరుపేద కుటుంబాలకు వైద్య సేవలు అందించేందుకు కొనుగోలు చేసిన వాహనాలు తుప్పుబట్టిపోతూ, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపిస్తుంది. 104 సేవలు అందుబాటులో లేని పక్షంలో మూలన పడేసే బదులు.. వీటిని ఇతర సేవలకు ఉపయోగించుకోవచ్చు కదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

– జనగామ

పుస్తకావిష్కరణ

జనగామ రూరల్: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందురూ సుధాకర్ రచించిన ‘నూరుపదుల మొక్కలు’ పుస్తకాన్ని గురువారం డీఈఓ కార్యాయలంలో డీఈఓ రాము అవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ సుధాకర్ పనిచేసిన పాఠశాలల్లో వెయ్యి మొక్కలు నాటి వాటిని పరిరక్షించేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. సమగ్ర శిక్షా కో ఆర్డినేటర్ నర్సింహారావు, డీసీఈబీ సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

బాక్సింగ్‌లో విద్యార్థినుల ప్రతిభ



జనగామ రూరల్: స్పోర్ట్స్ అథారటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరుగుతున్న ఓపెన్ టాలెంట్‌హంట్ యూత్ బాక్సింగ్ పోటీల్లో ఏబీవీ డిగ్రీ విద్యార్థులు ఆర్.సాయి ప్రణతి, కె.అంజలి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. కాగా, పోటీలో అంజలి కాంస్య పతకం సాధించిందని చెప్పారు. అయితే ప్రణతి అక్టోబర్ 6 నుంచి 13వ తేదీ వరకు హర్యానాలో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందని కోచ్ అనంద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

వృద్ధులను గౌరవించడం బాధ్యత



మాట్లాడుతున్న ఎఫ్ఆర్ఓ రాజా

జనగామ రూరల్: వృద్ధాప్యంలో ఉన్నవారిని గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి, డీడబ్ల్యూఓఫ్ ఆర్ఓ రాజా అన్నారు. శామీర్‌పేటలోని కోమటిరెడ్డి సుశీలమ్మ రుద్రమాదేవి వృద్ధాశ్రమంలో వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా గురువారం పాటలు, మ్యూజికల్ చైర్, స్పూన్ అండ్ లెమెన్ వంటి పోటీలు వృద్ధులకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పండ్లు పంపిణీ చేశారు. హోం కో ఆర్డినేటర్ లక్ష్మి ప్రసన్న, ఎఫ్ఆర్ఓ రాజా, ఏఎన్ఎం మౌనిక, అనుష తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంటను సిద్ధం చేయండి



కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

జనగామ: సంస్కృతీ, సంప్రదాయాలను చాటి చెప్పే బతుకమ్మ, దసరా పండగ వేడుకలకు జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటను సుందరంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గురువారం మార్నింగ్ వాక్ నేపథ్యంలో ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో మాట్లాడారు. కుంటలో శానిటైజేషన్ పూర్తి చేసి, ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. యువత కోసం జిమ్ ఏర్పాటుతో పాటు రెండు దిక్కులా ఎంట్రెన్స్ గేట్లను పండుగలోపు బిగించాలన్నారు. అంతకుముందు బతుకమ్మకుంటలో వాకర్లతో ఎమ్మెల్యే ముచ్చటించారు. వాకర్లు, ప్రజాప్రతినిధులు వాంకుడోతు అనిత, మసిఉర్ రెహమాన్, నారోజు రామేశ్వరాచారి తదితరులు ఉన్నారు.

స్వచ్ఛమైన తాగునీరందించాలి

- డిప్యూటీ సీఈఓ సరిత



మాట్లాడుతున్న డిప్యూటీ సీఈఓ సరిత

రఘునాథపల్లి: గ్రామాల్లో ప్రజలకు లీకేజీల్లేకుండా స్వచ్ఛమైన తాగు నీరందించాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ సరిత అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మిషన్ భగీరథ నీటి సహాయకులకు గురువారం శిక్షణ కొనసాగింది. ఈసందర్భంగా సరిత మాట్లాడుతూ.. సహాయకులు నైపుణ్యాలు మెరుగుపర్చుకుని నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అనంతరం వారికి చేతి బోరు పంపులు, సింగిల్, త్రీఫేజ్ మోటార్లు, పైపులైన్ల లీకేజీలపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, మిషన్ భగీరథ ఈఈ వి.శ్రీకాంత్, ఏఈ అబ్దుల్‌ఆనస్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మండల నీటి సహాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి



పాలకుర్తి: శానిటేషన్ కిట్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

సాక్షి నెట్‌వర్క్: ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచేలా మెరుగైన వైద్య సేవలందించాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి, దేవరుప్పుల మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమానికి అదనపు కలెక్టర్ హాజరై గ్రామ పంచాయతీ సిబ్బందికి గుర్తింపు కార్డులు, శానిటేషన్ కిట్లు, ప్రమాద బీమా పత్రాలు అందజేశారు. అలాగే పలు మండలాల్లో జీపీ సిబ్బందికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో అధికారులు హాజరై వారికి హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ కార్డులు, శానిటేషన్ కిట్లను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి నాగపురి స్వరూపరాణి, డిప్యూటీ సీఈఓ సరిత, జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్, ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, డాక్టర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇవ్వాలి

జనగామ రూరల్: కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో చౌడారం కేజీబీవీ పాఠశాల, మోడల్ పాఠశాల, మరిగడి, గానుగుపహడ్ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేల్ కల్పించాలన్నారు. కేజీబీవీలు, మోడల్ పాఠశాలలకు ప్రత్యేక వార్డెన్లను నియమించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు గణేశ్, ప్రధాన కార్యదర్శి కనకరాజు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతికి పాటుపడండి

దేవరుప్పుల: విద్యార్థుల ప్రగతికి పాటుపడాలని డీఈఓ కె.రాము సూచించారు. గురువారం మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో చర్చించి వారి ప్రగతిపై ఆరా తీశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. వీరి వెంట ఎంఈఓ గుంటిపల్లి కళావతి, కామారెడ్డి గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రకుమార్, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి, సీఆర్పీ బుర్ర యాకస్వామి ఉన్నారు.

పీహెచ్‌సీల్లో వైద్యం అందక ఇబ్బందులు

చిల్పూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పీహెచ్‌సీల్లో రోగులకు సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. త్రిసభ్య కమిటీ ఆస్పత్రుల సందర్శనలో భాగంగా మండలంలోని మల్కాపూర్ పీహెచ్‌సీని గురువారం ఆయన సందర్శించి గదులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఆరోగ్య కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

పరామర్శ

కృష్ణాజీగూడెం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాదం మల్లేషం తల్లి ఐలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబ సభ్యులను రాజయ్య పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. రవి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, హరీశ్ ఉన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- ట్రాన్స్‌కో ఏడీఈ వేణుగోపాల్



మాట్లాడుతున్న ఏడీఈ వేణుగోపాల్

బచ్చన్నపేట: రైతులకు, పరిశ్రమలకు గృహ వినియోగాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని ట్రాన్స్‌కో ఏడీఈ వేణుగోపాల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య లేకుండా చేసేందుకు పలు చోట్ల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు బిగించినట్లు తెలిపారు. ఏఈ రాజ్‌కుమార్, సబ్ ఇంజనీర్ అజయ్, ఎస్ఎల్ఐ సారయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్ దీనయ్య, అశోక్‌బాబు, లైన్‌మెన్ మెతుకు జలేందర్‌రెడ్డి, రాములు, ఈవీన్‌రెడ్డి, రడమల్ల కరుణాకర్, ఏఎల్ఎంలు, కాంట్రాక్టర్ మూసిని రాజు, భానుచందర్ కట్టర్లు పలువురు పాల్గొన్నారు.

సత్యపాల్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

జనగామ రూరల్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గంగసాని సత్యపాల్‌రెడ్డి ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సత్యపాల్‌రెడ్డి వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి రాజారెడ్డి నివాళులర్పిచారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడారు. పాతూరు సుగుణమ్మ , ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్, సోప్పరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

As per my client ARPULA HEBNEZAR S/o. ARPULA ABRAHAM, H.No. 16-95, AGAPETA, NARMETTA MANDAL, JANGAON DISTRICT - 506167 therefore the General Public are hereby informed that my Clients Blank cheques was holding with Sri B. Venkata Krishna Rao S/o. Ramarao, R/o. Hyderabad for want of security deposit with respect to Hand loan which was already clared and No dues are pending with my client in respect of SB account No. 62385731021, Of SBI, JANGAON Branch code 20151 and other Banks of my clients are not to be presented for clearance or by B Venkata Krishna Rao or any other persons claiming through B Venkata Krishna Rao for above mentioned Accounts will be NULL and VIOD and as such necessary legal action will be taken against them if any person submit for the clearance.

If anyone claiming and having objections for the above mentioned notice contact G. RAVI KUMAR, Advocate within one week from this publication notice.

Sd/- GADIPE RAVI KUMAR, Advocate
Office # 3-4-100/Law Chambers, St. No. 5, Annapurna Colony, Mallapur Hyderabad - 500076, Cell: 8247511375
Date: 26-09-2024